



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## 400 రోజులు, 4000 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అల్లూరి జయంతిని కేంద్రం గుర్తించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవటం దురదృష్టం. ప్రజాహితం కోసమే రాజకీయాలు తప్ప స్వార్థం కోసం చేసేవి కావు. అల్లూరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించాలని 2014లో టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## అధికారంలోకి వచ్చాక అమరావతిలో

# అల్లూరి మెమోరియల్

- భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు
- రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతిని ఎందుకు నిర్వహించలేదు
- ఇంతకన్నా ముఖ్యమైనది ఏముంటుంది
- అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో టీడీపీ అధినేత చంద్రబాబు

3

## రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యం

**బడుగుల సమస్యలపై స్పందించని ప్రభుత్వాలు ఎందుకు చంద్రబాబు ఆగ్రహం**

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధల్లో ఉన్న బడుగుల సమస్యలపై స్పందించని ఈ వ్యవస్థలు ఎందుకని మంగళవారం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. అద్దంకి, పెనుగొండ పట్టణాల్లో జరిగిన ఘటనలను ప్రస్తావించారు. అద్దంకిలో వైసీపీ నేతల వేధింపులపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని అవమానంతో పోలీస్‌స్టేషన్ ముందే వెంకాయమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. 20రోజులుగా కుమార్తె ఆచూకీ లభించకపోవడంతో పోలీసుల నిర్లక్ష్యంపై ఆవేదనతో పెనుగొండలో హానేష్ అనే వ్యక్తి రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటనలు రాష్ట్రంలో సర్వనాశనం అయిన వ్యవస్థలకు కళ్ల ముందు కనిపిస్తున్న ఉదాహరణలన్నారు. వాటిని ఇలా నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం ఎందుకు అని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్‌కు భయాన్ని పరిచయం చేసిన

# యువగళం!



- జగన్ ది పోలీసు బలం.. మీ లోకేష్ ది ప్రజా బలం
- మార్పు మొదలైంది... వైసిపి జెండా పీకే టైం దగ్గర పడింది!
- నెల్లూరు ప్రభంజనంతో ప్యాలెస్ లో టీవి లు పగలడం ఖాయం
- బాబాయిని చంపి పెన్ని తాకితెంచింది జగనే!
- సెల్ఫీ బిచ్చా అనిల్ అక్రమార్జన అక్షరాలా రూ.1000 కోట్లు
- నెల్లూరు బహిరంగసభలో యువనేత నారా లోకేష్

4,5

## మద్యనిషేధం - మాట మరచిన జగన్



- అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన జగన్‌రెడ్డి
- మూడుదశల్లో మద్యాన్ని నిషేధిస్తానని, ఏరులై పారిస్తున్న వైనం
- నగదు చెల్లింపులతో దోపిడీకి సోపానమైన మద్యం విక్రయాలు
- రేట్లుపెంచి ప్రతిపేదవాని నుంచి రూ.1,80,000 దోపిడీ
- ఇదేనా పేదలపట్ల ప్రేమంటే?


8

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1901.2 కి.మీ. | 4-7-2023 నడిచిన దూరం: 8.6 కి.మీ. | యువగళం |
|---|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 146వ రోజు




## 04-07-2023

**సాలుచింతల, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా).**
**నాలుగేళ్లుగా టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెడుతున్న సైకో ప్రభుత్వం!**

[illegible]

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 1901.2 కి.మీ.
నిన్న నడిచిన దూరం: 8.6 కి.మీ.
147వ రోజు పాదయాత్ర వివరాలు (5-7-2023):
కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా)
సాయంత్రం
2.00 - సాలుచింతల విడిదికేంద్రం వద్ద వ్యాపారులతో ముఖాముఖి.
4.00 - సాలుచింతలలో పాదయాత్ర 1900 కి.మీ పూర్తి, శిలాఫలకం ఆవిష్కరణ.
4.15 - స్టెల్ టీడీ కాలనీలో టీడీ కార్మికులతో సమావేశం
4.35 - పడుగుపాడు మస్జీద్ వద్ద స్థానికులతో మాటామంతీ
4.45 - కోవూరు బజార్ వద్ద స్థానికులతో మాటామంతీ
4.55 - మండబైలు సెంటర్‌లో మీ సేవ కార్యకులతో సమావేశం
5.25 - గుమ్మలదిబ్బ ఎస్టీ కాలనీలో ఎస్టీలతో సమావేశం
5.45 - గుమ్మలదిబ్బలో గ్రామస్తులతో సమావేశం
6.30 - పోతూరు వద్ద చేనేతలతో సమావేశం
7.10 - దామరమడుగులో యువతతో సమావేశం
7.45 - ఆర్.ఆర్ నగర్‌లో స్థానికులతో సమావేశం
8.20 - కాగులపాడులో గ్రామస్తులతో సమావేశం
8.50 - రేబల జంక్షన్‌లో స్థానికులతో మాటామంతీ
9.00 - వెల్లామపాలెం విడిదికేంద్రంలో బస.




### పాన్ ఇండియా హీరో

1953లో ఎన్.టి.ఆర్ నటించిన చండీరాణి సినిమా తెలుగు, తమిళ మరియు హిందీ భాషలలో విడుదల అవ్వడం ద్వారా తొలి తెలుగు పాన్ ఇండియా హీరోగా ఎన్.టి.ఆర్ చరిత్ర సృష్టించారు.

- టి.డి.జనార్ధన్



నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనిల్ గార్డెన్స్ విడిది కేంద్రం వద్ద అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### కుప్పం నుంచి...

1989 ఎన్నికల్లో కుప్పం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు మన చంద్రన్న.

- టి.డి. జనార్ధన్

మార్పు కోసం యువగళం
చైతన్యరథం

# అధికారంలోకి వచ్చాక అమరావతిలో అల్లూరి మెమోరియల్






విజయవాడ: అధికారంలోకి వచ్చాక అమరావతిలో అల్లూరి మెమోరియల్ ఏర్పాటు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించారు. అదే విధంగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతా రామరాజు పేరు పెడతామన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన అల్లూరి సీతా రామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ 100 ఏళ్ల క్రితం 27ఏళ్ల వయసులో చనిపోయిన అల్లూరిని ఇప్పటికీ సమాజం గుర్తు పెట్టుకుంది అంటే అదే ఆయన గొప్పతనం అన్నారు. అల్లూరి 125వ జయంతి ఉత్సవాలను ప్రధాని గత ఏడాది ప్రారంభించగా నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా ముగింపు ఉత్సవాలు జరిగాయి. ఏ గిరిజనులతో కలిసి అల్లూరి ఉద్యమం చేశారో...ఆ గిరిజన మహిళ నేడు రాష్ట్రపతిగా ఆయన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్న వయసులోనే ప్రజల కోసం పోరాటం చేయాలనే ఆలోచన చేసిన వ్యక్తి అల్లూరి. నాటి మద్రాసు ప్రభుత్వం మన్యంలో అమలు చేసే చట్టాలు...గిరిజన ప్రాంతాల్లో అఘాయిత్యాలు చూసిన తరువాత ప్రజలకు అండగా నిలబడాలి అని అల్లూరి ముందు అడుగు వేశారన్నారు. 40 గ్రామాల్లో 300 మంది గిరిజన యోధులను తయారు చేసుకుని బ్రిటీష్ వారిపై పోరాడారు. పోలీస్ స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు సేకరించి యుద్ధం చేశారు. గాంధీ అహింసతో స్వాతంత్ర్య ఉద్యమం చేస్తే...అల్లూరి, భగత్ సింగ్, నేతాజీ సాయుధ పోరాటం ద్వారా ఉద్యమం చేశారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న సమయంలో...బ్రిటీష్ దేశానికి భారతీయుడు ప్రధాని అయ్యారు. ఇదీ భారత దేశం గొప్పతనం. 2047 నాటికి దేశంలోనూ, ప్రపంచంలోనూ శక్తివంతమైన జాతిగా తెలుగుజాతి తయారు అవుతుంది. అగ్రదేశంగా భారత్ ఉంటుంది. పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశ పురోగమనం ప్రారంభమయ్యింది. ఆ తరవాత వచ్చిన టెక్నాలజీని మనం అందిపుచ్చుకుని ప్రగతి సాధించామని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కువ యువతలు ఉన్న దేశం భారత దేశం. ఇది దేశాన్ని శక్తివంతంగా మార్చుతుంది. అల్లూరి స్ఫూర్తితో యువత ప్రపంచానికి సేవ చేయాలి. భారత దేశంలో కుల వ్యవస్థ ఉంది. మత వ్యవస్థ ఉంది. కులం అనేది ఇంటికే పరిమితం అవ్వాలి...బయట మాత్రం సమాజంలో అంతా కలిసి ఉండాలి. సమాజానికి ఉపయోగపడే నేతలను మనం తయారు చేసుకుంటే మేలు జరుగుతుంది. అల్లూరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని 2014 లో జీవో ఇచ్చాము. జీఎంసీ బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఎన్టీఆర్, అల్లూరి విగ్రహాలు పార్లమెంటులో ఉండాలని నాడు లేఖ రాశాం. ఎర్రన్నాయుడు బోర్డ్ కమిటీలో ఉండి దానికి ఆమోదం తెచ్చారు. ఢిల్లీ పార్లమెంట్లో అల్లూరి చిత్రపటం లేదా విగ్రహం ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం అల్లూరి జయంతిని నిర్వహించడం అభినందించదగ్గ విషయం. రాష్ట్రపతి కూడా హైదరాబాద్ వచ్చి అల్లూరి జయంతిలో పాల్గొన్నారు. కానీ ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అల్లూరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతకంటే ముఖ్యమైన కార్యక్రమం ఏముంది? రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి ఉత్సవాలు ఎందుకు నిర్వహించలేదు? సంప్రదాయాన్ని ఎందుకు పాటించలేదని చంద్రబాబు ప్రశ్నించారు. అల్లూరి లాంటి వారి జీవితాలను భావితరాలకు అందించాలి. స్వాతంత్ర్య ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన అల్లూరి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.




మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా తన నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు.

న్యాయవాదులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
161 99% హామీల అమలు అంటే ఇదేనా?


న్యాయవాదులు
జూనియర్ న్యాయవాదులకు మొదటి 3 సంవత్సరాల ప్రాక్టీస్ పీరియడ్‌లో ప్రతి నెల రూ. 5,000 స్టైఫండ్ ఇస్తాం.
నేడు
మొదటి రెండేళ్లు స్టైఫండ్ మాటే మర్చిపోయారు. ఇప్పుడు 10% మందికి కూడా ఇవ్వడం లేదు.
న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకు జగన్ అన్యాయం

# నెల్లూరులో హోరెత్తిన యువగళం పాదయాత్ర





## అడుగడుగునా యువనేతకు ప్రజల బ్రహ్మరథం
## కోవూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం

నెల్లూరు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళంపాదయాత్ర 146వ రోజు నెల్లూరు నగరంలో జనప్రభంజనాన్ని తలపించింది. దారిపొడవునా జనం యువనేతను చూసేందుకు వచ్చిన జనంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. పాదయాత్ర దారిలో మహిళలు, యువకులు భవనాలపై నిలబడిన యువనేతకు అభివాదం చేశారు. విచిత్ర వేషధారణలు, డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో సింహపురి మారుమోగుతోంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు నగర ఇన్‌ఛార్జి పొంగూరి నారాయణ నేతృత్వంలో వేలాది కార్యకర్తలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు. నెల్లూరు విఆర్‌సి జంక్షన్‌లో నిర్వహించిన బహిరంగసభకు నగరం నలుమూలల నుంచి జనం పోటెత్తారు. సైకో పోవాలి,సైకిల్ రావాలి,జై లోకేష్ నినాదాలతో నెల్లూరు నగరవీధులు మారుమోగాయి. అడుగడుగునా అభిమానులు యువనేతపై పూలవర్షం కురిపిస్తూ యువనేతను ముంచెత్తారు. భారీ గజమాలలు, హారతులు, గుమ్మడికాయలతో యువనేతకు దిష్టితీస్తూ మహిళలు అభిమానాన్ని చాటుకున్నారు. మంగళవారం సాయంత్రం యువగళం పాదయాత్ర నెల్లూరు సిటీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నారా లోకేష్‌కి నెల్లూరు సిటీ ఇంఛార్జ్ నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నారా లోకేష్‌ని చూసేందుకు మహిళలు, యువత,వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. వివిధ వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. కరెంట్ ఛార్జీలు, ఇంటిపన్నులు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. కూరగాయల రేట్లు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని యువనేత ఎదుట వాపోయారు. వివిధ సామాజికవర్గాల ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు లోకేష్ దృష్టికి తెచ్చారు. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న లోకేష్... టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. 146వ రోజు యువనేత లోకేష్ 8.6కి.మీ. పాద యాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1901.2 కి.మీ. మేర కొనసాగింది.





























చైతన్యరథం

# అల్లూరిని విస్మరించిన జగన్

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య -

అమరావతి (చైతన్యరథం) : రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, తన పోరాట స్ఫూర్తితో మన్యం ప్రజలను చైతన్య పరిచిన వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించటం తెలుగు ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఈ కార్యక్రమాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించకపోవడం దారుణమన్నారు. స్వాతంత్ర్య మహాత్మా గాంధీ ఘనంగా కొనియాడిన పోరాట యోధుడి పటిమను, త్యాగాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం విస్మరించడాన్ని వర్ల తప్పుబట్టారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నేతలు అల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ల మాట్లాడుతూ... అల్లూరి విషయంలో ముఖ్యమంత్రికి చారిత్రక అవగాహన లేక నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో విజయవాడలో మంగళవారం సాయంత్రం అల్లూరి జయంతి వేడుకలు జరుగుతున్నాయనే సంగతి తెలుసుకొని హడావుడిగా కలెక్టర్లకు ఫోన్ చేసి కంటితుడుపుగా అల్లూరి జయంతి కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆదేశించటం జగన్‌రెడ్డి వైఫల్యాన్ని ఎత్తి చూపుతోందని వర్ల రామయ్య ఆగ్రహం వెళ్లిబుచ్చారు.

మన్యం వీరుడుగా పేరుగాంచిన అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారికి కొరకరాని కొయ్యలా మారారు. ఆయన మాట బ్రిటిష్ వారికి సింహగర్జనలా మారింది. పోలీస్ స్టేషన్లను కొల్లగొడతానని చెప్పి మరీ పోలీస్ స్టేషన్లను ముట్టడించి ఆయుధాలతో బ్రిటిష్ వారిపై దాడి చేసిన



వీరుడు అల్లూరి. ఆ రోజుల్లోనే రూ. 10 వేలు నజరానా ఇస్తామని బ్రిటిష్ సామ్రాజ్యం ప్రకటించిందంటే అల్లూరిని చూస్తే ఏ విధంగా భయపడ్డారో అర్థం అవుతుందన్నారు. ఆయన 125వ జయంతి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధాని మోదీ సమక్షంలో భీమవరంలో జరిగింది. ముగింపు సభ హైదరాబాద్‌లో జరుగుతుండగా, ఆ కార్యక్రమానికి స్వాతంత్ర్య భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై నివాళులర్పించారు. మన ముఖ్యమంత్రికి ఆయన గురించి తెలియదు. ఆయనను గౌరవించాలని లేదు. ముఖ్యమంత్రి చొరవ చేసుకొని ముగింపు సభ కూడా మన్యం జిల్లాలో ఏర్పాటు చేసి ఉంటే అల్లూరికి నిజమైన నివాళి అయ్యేది. కానీ మన ముఖ్యమంత్రి లోపం తెలుసుకొని తెలంగాణ ముఖ్యమంత్రి ముగింపు సభ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ ముఖ్యమంత్రికి.. ప్రకాశం పంతులు గురించి తెలియదు, పొట్టి శ్రీరాములు గురించి తెలియదు, పెద్దల కొణిజేటి రోశయ్యని గౌరవించరు. ఆర్థిక సంస్కరణల రూపకర్త పీవీ నరసింహారావు అంటే పడదు, ఆయన గురించి పట్టించుకోరు. తెలుగు జాతి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింపచేసిన విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు గొప్పతనాన్ని అంగీకరించరు. అనాలోచితంగా లభించిన ముఖ్యమంత్రి పదవిని దోచుకుని, దాచుకోవడానికి వాడుకోవటంలో మాత్రం సిద్ధహస్తుడు మన ముఖ్యమంత్రి అని వర్ల దుయ్యబట్టారు.

**మహోజ్వల శక్తి అల్లూరి: జవహర్**

భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి అని మాజీమంత్రి జవహర్ అన్నారు. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కోసమే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారు. ఆయన పుట్టుకతో క్షత్రియుడు కానీ మన్యం ప్రాంతంలో గిరిజనుల పడుతున్న బాధలను చూసి చలించిపోయి బ్రిటీష్ నాయకుల గుండెల్లో నిద్రపోయారన్నారు.

**పోరాట యోధుడు అల్లూరి: అశోక్‌బాబు**

స్వాతంత్ర్య సమరయోధుల్లో నిత్య స్మరణీయుడు అల్లూరి సీతారామరాజు అని ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. మొదటి సారిగా గిరిజనుల కోసం పోరాటం కొనసాగించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు మాత్రమే. భీమవరం మోగల్లు అనే ప్రాంతంలో సాధారణ కుటుంబంలో పుట్టిన అల్లూరి అసామాన్య వీరుడిగా ఎదిగారన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనుల కోసం కుటుంబం నుండి అడవికి ప్రయాణమై పోయి నిరాక్షరాసులకు ఆదర్శమైన ఆదర్శమూర్తి అల్లూరి సీతారామరాజు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏవీ రమణ, హెచ్చ రామకృష్ణ, పరచూరి కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు

- గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు -



విశాఖ (చైతన్యరథం): విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను మంగళవారం విశాఖలో గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహా జ్వాల శక్తి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. కేవలం 27 ఏళ్ళ యుక్త వయసులోనే మన్యం వీరుడిగా విప్లవ స్ఫూర్తిని రగిలించారని, బ్రిటీష్ పాలకులు మన్యంలో గిరిజనులపై అరాచకాలు హత్యాచారాలు దౌర్జన్యాలు చూసి సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి మాట్లాడుతూ.. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవీరుడు మన్యంపులి అల్లూరి సీతారామరాజు అందరికి ఆదర్శప్రాయుమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీఎస్ఎన్ మూర్తి యాదవ్, విశాఖ విజయబాబు, రాజమండ్రి నారాయణ, విల్లా చక్రవర్తి ఉత్తరపాక సుజాత, పలిశెట్టి బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల విలువ చేసే భూములు అనర్హులకు అప్పగించడమా?

- ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



కడప (చైతన్యరథం) : జిల్లా వ్యాప్తంగా జరిగిన అసైన్డ్ కమిటీలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి కోరారు. కడప జిల్లా అసైన్డ్ కమిటీ ఆమోదం లేకుండానే జాబితాను ఆమోదించారని, ఇది నిబంధనలకు విరుద్ధంగా ఉందని, పులివెందుల నియోజకవర్గంలో ఉన్న తప్పులను సరిచేయాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో వెంకటేశుకు ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అనర్హులకు అప్పగించే పని అధికార పార్టీ నేతలు చేపడుతున్నారని, అసైన్డ్ కమిటీలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలన్నారు.

చైతన్యరథం

వైసీపీ నాలుగేళ్ల పాలనలో

# దళితులపై పెరిగిన దాడులు





14వ పేజీ తరువాయి..

ఆయన ప్రకటించారు. రైతులకు అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం గురించి వివరించారు. రాష్ట్రమంతా ప్రజలు టీడీపీకి ఓట్లేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పులివెందులలో సైతం టీడీపీ విజయపతాకం ఎగురవేస్తామని చెప్పారు. తుని నియోజకవర్గంలో కూడా టీడీపీని గెలిపించాలని యనమల పిలుపునిచ్చారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి కంచుకోటగా ఉన్న తునిలో దురదృష్టవశాత్తూ గత మూడు పర్యాయాలుగా ఓడిపోతున్నామని, ఈసారి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి పని చేసి యనమల దివ్యను గెలిపించుకోవాలని కోరారు. ప్రజలు వైసీపీ పాలనతో విసిగిపోయి టీడీపీకి ఓట్లేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అరాచక పాలనపై నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటం ఫలిస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం మొదలైందని, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. టీడీపీ మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను మించి మన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ సభ నుండి తుని నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావం పూరించి ప్రచారపర్వంలోకి దిగాలని, టీడీపీ ఇంఛార్జి యనమల దివ్యను గెలిపించాలని ఆయన కోరారు.

మాజీ మంత్రి, కాకినాడ పార్లమెంట్ టీడీపీ సమన్వయకర్త జ్యోతుల నవీన్... సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ... ఈ బస్సుయాత్ర యనమల దివ్య విజయయాత్ర అని చెప్పారు. చిత్తూరు డెయిరీని అమూల్ డెయిరీకి తాకట్టు పెడుతున్న సిగ్గులేని నేత జగన్మోహన రెడ్డి అని మండిపడ్డారు. చంద్రబాబు నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు అందించకుండా ఊళ్ళకు దూరంగా జగనన్న కాలనీలు కడతానని పేదలను జగన్ మోసగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రదిష్టపాలు చేసిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. తుని నియోజకవర్గాన్ని యనమల అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపితే ప్రస్తుత మంత్రి పేకాట క్లబ్బులు, జూదం జూదం దారు నడిపిస్తున్నారని ఆరోపించారు.

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం టీడీపీ ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నాశనమైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, ఛార్జీలు, పన్నుల భారంపై టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు చేశామని, ఇప్పుడు మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేయాలని ఆయన కోరారు.

తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ... దళితులు నా మేనమామలు అని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ దళితుల పైనే హత్యలు, అత్యాచారాలు చేయిస్తున్నారని ఆరోపించారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమం సంక్షోభంలో పడిందని విమర్శించారు. దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది టీడీపీ అన్నారు. రాష్ట్రంలో ఐదుగురు దళిత మంత్రులు ఉన్నారని, వారిలో ఒకరి పేరైనా మీకు తెలుసా అని ప్రశ్నించారు. వైసీపీ వారి అక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులని చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తున్న యనమల రామకృష్ణుడి కుమార్తె యనమల దివ్యను గెలిపించాలని ఆయన కోరారు.

రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అరాచకం, విధ్వంసం రాజ్యమేలుతోందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే తిరిగి చంద్రబాబు పాలన రావాలన్నారు. ఈ సభలో మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, పీతల సుజాత, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, గోపాలపురం ఇంఛార్జి మద్దిపాటి వెంకట్రాజు, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వర్మపిల్లి రామకృష్ణారెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, పెందుర్తి వెంకటేష్, పిల్లి అనంతలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అడిరెడ్డి అప్పారావు, ప్రత్తిపాడు టీడీపీ ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర పావని, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, దొమ్మా రాజ్ బాబు, యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వలవంశెట్టి ప్రభాకర్, టీడీపీ తెలుగుమహిళ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కురుపూడి సత్యబాబు, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, తుని ఏఎంసి మాజీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు, టీడీపీ నాయకులు పెంకే శ్రీనివాసబాబా, పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి యేసుదాసు, బూరుగుపల్లి వీరరాఘవులు, ఉండవల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -3లో..**

గుంటూరు పార్లమెంట్ పరిధిలో తెనాలి నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు సంగంజాగర్లమూడి సెంటర్లో వినాయకుడి ఆలయంలో పూజలు నిర్వహించి బస్సు యాత్ర ప్రారంభించారు. బైక్ ర్యాలీతో బస్సు యాత్ర ప్రారంభమైంది. టీడీపీ హయాంలో నిర్మించిన గవర్నమెంట్ హాస్పటల్ ని చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. క్రీడా ప్రాంగణాన్ని (ఇండోర్ స్టేడియం) చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. టీడీపీ హయాంలో 70 శాతం పూర్తి చేసిన మున్సిపల్ కొత్త బిల్డింగ్ మిగిలిన 30 శాతం పూర్తిచేయలేని దద్దమ్మ ఈ జగన్ రెడ్డి అని టీడీపీ నాయకులు విమర్శించారు. తెనాలి మార్కెట్ సెంటర్లో మినీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కొమ్మూరి రామకోటేశ్వరరావు కళ్యాణ కళావనంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మినీ మ్యానిఫెస్టోలో ఉన్న పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో తెనాలి టౌన్ కి చెందిన వైసీపీ కార్యకర్తలు 30 మందికి

16లో





వైసీపీ నాలుగేళ్ల పాలనలో

# దళితులపై పెరిగిన దాడులు

1వ పేజీ తరువాయి..

తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెనాలి టౌన్ లో టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను చూపిస్తూ బాధను వ్యక్త పరిచారు. తెనాలి టౌన్ లో టీడీపీ హయాంలో నిర్మించిన నాళం అంజమ్మ పార్కును పరామర్శించారు. తేలప్రోలు గ్రామంలో టీడీపీ హయాంలో నిర్మించిన వాటర్ ట్యాంకులను చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. కొల్లిపర మండలం, దివెలూరు గ్రామంలో టీడీపీ హయాంలో నిర్మితమైన డంపింగ్ యార్డును చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అలాగే కొల్లిపర మండలం, అత్తోట గ్రామంలో 2000 మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో రచ్చబండ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రులు నక్కా ఆనంద బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, గుంటూరు తూర్పు ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్, నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ తంగిరాల సౌమ్య, తెనాలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు దిల్లీ మాణిక్యరావు, పాతర్ల రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు చిట్టాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు), కంపటపు బుచ్చి రాంప్రసాద్, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానియేల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కనపర్తి శ్రీనివాసరావు, కొర్రపాటి పూర్ణచందర్, గుడిపాటి శ్రీనివాసరావు, మన్నెం శివనాగమల్లేశ్వరరావు, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, నంగా సాంబిరెడ్డి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షులు మన్నవ వంశీ కృష్ణ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు చిడిమామిడి వెంకటరత్నం, జిల్లా రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు నూకవరపు బాలాజీ, యల్లావుల అశోక్ యాదవ్, వేములపల్లి శ్రీరాంప్రసాద్, గొల్ల ప్రభాకర్, జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, టీడీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కంబంపాటి శిరీష, వడ్లమూడి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 5 లో..**

కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జ్ కె.ఇ.శ్యాంకుమార్ పార్లమెంట్ పరిధిలోని నాయకులతో కలిసి మద్దికెరలో బస్సు యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు మద్దమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేసిన అనంతరం మద్దమ్మ చెరువు దగ్గర మద్దమ్మ కుంట చూపుతూ సెల్ఫీ ఫోటో కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం పార్టీ నాయకులు తెలుగుదేశంపార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అక్కడికి వచ్చిన ప్రజలందరికీ భవిష్యత్ కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం పెరవలి గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. బహిరంగ సభ అనంతరం రంగనాథస్వామి ఆలయాని సందర్శించారు. అక్కడి నుంచి జొన్నగిరి లో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో 68 చెరువులకు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో సెల్ఫీ కార్యక్రమం ముగించిన తర్వాత బహిరంగ సభలో నాయకులు పాల్గొన్నారు. అక్కడ నుంచి నాయకులు హోసూరు గ్రామమునకు చేరుకొని రచ్చబండలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, యం.ఎల్.సి బి.టి.నాయుడు, జాతీయ పార్టీ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు అకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), కోట్ల సుజాతమ్మ (ఆలూరు), మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, పార్లమెంట్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, పార్లమెంట్ పార్టీ అనుబంధ కమిటీ ప్రధాన కార్యదర్శులు సుశీలమ్మ (మహిళా), ప్రసాద్ (లీగల్)తో పాటు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు











చైతన్యరథం

## రాక్షస పాలన నుంచి..
# విముక్తి కలగాలంటే ప్రజలందరి సహకారం అవసరం

- సత్తెనపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ
- దివంగత నేతలు వంగవీటి రంగా, కొణిజేటి రోశయ్యలకు నివాళులు



సత్తెనపల్లి (చైతన్యరథం) : రాష్ట్రంలో రాక్షస పాలన కు విముక్తి కలగాలంటే అందరు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సత్తెనపల్లి పట్టణంలోని 20,21 వార్డుల్లో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహానాడు వేదికగా ప్రవేశ పెట్టిన ఆరు సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వంగవీటి రంగా జయంతిని పురస్కరించుకుని స్థానికంగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఒక వ్యక్తి వ్యవస్థగా మారి వ్యవస్థలో చైతన్యం కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి వంగవీటి రంగా అని కన్నా లక్ష్మీనారాయణ కీర్తించారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా జేజేలు పలికిన నిజమైన నాయకుడు వంగవీటి అని చెప్పుకొచ్చారు. సుదీర్ఘకాలం పాటు ఉమ్మడి ఏపీకి ఆర్థికశాఖ మంత్రిగా సేవలు అందించిన దివంగత నేత కొణిజేటి రోశయ్య.. ఏ శాఖకు మంత్రిగా పని చేసినా ఆ శాఖకు వన్నె తెచ్చారని అన్నారు. ఉమ్మడి ఏపీకి ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఎన్నో సేవలందించిన రోశయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అజాతశత్రువుగా పిలువబడే కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కన్నా ఘన నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 365వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్

- మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట(చైతన్యరథం): టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 365వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, వివిధ పనుల మీద వచ్చే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళ కూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 718 మంది కడుపునిండా భోజనం చేశారు. పి.ఆర్ రామసుబ్రహ్మణ్యం రాజు 88వ పుట్టినరోజు సందర్భంగా ఎస్‌పిఆర్ క్యాంటీన్ రామన్ రమేష్, ఎస్‌ఆర్‌కె మనీ వితరణతో ఏర్పాటు చేశారు. వంగవీటి మోహన రంగా 76వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట కాపు సంఘం వారి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కేశి నాగేశ్వరరావు, వేదులపురి సైదా, సైదా చిన్నరెడ్డి, సైదా రమణారెడ్డి, అల్లూరి వెంకటేశ్వరరావు, చిలుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూకల బాలకృష్ణ, ఉమని చిట్టి, కొత్తకూరి సైదులు, తాండవ కృష్ణ, పటాపంచల శ్రీరాములు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా రంగా 76వ జయంతి



జగ్గయ్యపేట(చైతన్యరథం): కీర్తిశేషులు దివంగత వంగవీటి మోహన రంగా 76వ జయంతిని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డు నందు గల రంగా విగ్రహానికి పూల మాలలు వేసి టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం చిన్నబాబు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, మీసాల చిట్టిబాబు, కేశి నాగేశ్వర రావు, చిలుకూరి వెంకటేశ్వర్లు, వేదులపురి సైదా, గెల్లా సంధ్యారాణి, సనిం కంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, వైకుంఠేశ్వరరావు, యలమర్తి బోస్ యాదవ్, గుండు భాస్కరరావు, ఉమని నాగేశ్వరరావు (చిట్టి), గమిని శ్రీను, పున్న ఉపేంద్ర, చిలుకూరి కార్తీక్, మద్దినేడి సని, బోర గోపి, మద్దినేడి మోహన్, పూజల కొండ, అలసాని నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మహనీయులకు టీడీపీ నేతల నివాళులు

- అల్లూరి, స్వామి వివేకానంద, వంగవీటి, రోశయ్య, బచ్చుల అర్జునుడుల జయంతి వేడుకలు



మచిలీపట్నం (చైతన్యరథం) : మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద, వంగవీటి మోహన్‌రంగా, ఏపీ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య, బచ్చుల అర్జునుడుల జయంతి సందర్భంగా టీడీపీ నేతలు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి వెంకన్న, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర రావు, కార్పొరేటర్ సుధాకర్, సీనియర్ నాయకులు వాలిశెట్టి తిరుమల రావు, జగన్మోహనరావు, చిన్ని, సుబ్బారావు గోకుల్ శివ, పాదపల్లి మహేష్, లోగిశెట్టి వెంకటస్వామి, అక్కి మాధవ, శివకోటి రాజేంద్రప్రసాద్, మహిళా అధ్యక్షురాలు లంకి శెట్టి నీరజ, మహిళా నాయకురాలు బదుగు పద్మజారాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# తూర్పులో బస్సు యాత్రను జయప్రదం చేయండి

- 8వ తేదిన మైలవరం నియోజకవర్గంలో, 9న విజయవాడ తూర్పులో బస్సు యాత్ర
- పార్టీ శ్రేణులంతా దిగ్విజయం చేయాలని
- పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పిలుపు



**విజయవాడ తూర్పు(చైతన్యరథం):** రాష్ట్ర పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు ప్రజలకు వివరించేందుకు జోన్ వారీగా జరుగుతున్న బస్సుయాత్ర ఈ నెల 9వ తేదీ విజయవాడ తూర్పు నియోజక వర్గంలో జరగనున్నదని, ఆ బస్సు యాత్రను జయప్రదం చేయాలని విజయవాడ పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఆటోనగర్‌లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నెట్టెం రఘురామ్, పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్‌లు హాజరయ్యారు.

**మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ..** ఎన్టీఆర్ జిల్లాలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బస్సు యాత్ర 7వ తేదీ తిరువూరు నియోజక వర్గంలో, 8వ తేదీ మైలవరం నియోజకవర్గంలో జరుగుతుందని, తదుపరి 9వ తేదీ విజయవాడ తూర్పు నియోజక వర్గంలో జరుగుతుందన్నారు. ఈ బస్సుయాత్రలో రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. బస్సుయాత్రను ఉదయం ప్రారంభించి పలు ప్రాంతాల్లో పర్యటించి, గత తెదేపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సెల్ఫీ ఫోటోలు తీయడం వాటిని ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. తదుపరి మద్యాహ్నం భోజన విరామం తరువాత మరికొన్ని ఏరియాల్లో పర్యటించి ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న నిరంకుశపాలన, తీసివేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. చివరిఘట్టంగా ఒక ప్రాంతంలో రాష్ట్ర పార్టీ ప్రతినిధులతో మాట్లాడించేందుకు పబ్లిక్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణుల పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

**గద్దె రామమోహన్ మాట్లాడుతూ..** జోన్ 3లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం విజయవాడ తూర్పు జరుగుతున్నందున ఆ కార్యక్ర మాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త సొంత ఇంటిలో కార్యక్రమంలా భావించి ఆ బస్సుయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయాలన్నారు. పార్టీ శ్రేణులంతా పసుపు వస్త్రాలు ధరించి, ద్విచక్ర వాహనాలకు పార్టీ జెండాలు కట్టాలన్నారు. దీనిపై సీనియర్ నాయకులు సూచనలు కూడా తెలియజేయాలని కోరారు.

**పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ మాట్లాడుతూ..** బస్సుయాత్రలపై రాష్ట్ర పార్టీ దృష్టి సారిస్తుందని, ఏ నాయకుడు వస్తున్నారు, ఎవరు రావడంలేదు, ఏయే ప్రాంతంలో జనసమీకరణ జరిగింది, ఎవరెవ్వరు జనసమీకరణ చేశారు. అనేది ఒక టీమ్ అంతర్గతంగా ఉండి రాష్ట్ర పార్టీకి నివేదిక అందిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ కూడా కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్. ఫిరోజ్, చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, నందిపాటి దేవానంద్, గద్దె ప్రసాద్, వేముల దుర్గారావు, దాసరి గాబ్రియేలు, పలిశెట్టి అన్నారావు, గరికపాటి శ్రీనివాస్ (బద్రి), గొరిపర్తి నామేశ్వరరావు, మోటేపల్లి చిన్నా, భాగం సాయిప్రసాద్, దోమకొండ జ్యోతి, మాదల చిన్నతల్లి, దయాల శిరీషాగాంధీ, పోలిపల్లి ముని, పడాల గంగాధర్, కోనేరు రాజేష్, ఈశ్వర్ పేరేపి, మైలమూరి పీరుబాబు, వేముపల్లి రంగరావు, దేవరపల్లి అంజనేయులు, గోగుల రమేష్, గుండు శ్రీనివాస్, కొనసాని నాగమణి, కర్రి రాజేష్, అబ్దుల్ కర్రీం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే వ్యవసాయ సంక్షేమం



**కాకినాడ (చైతన్యరథం) :** ప్రతి రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయం ఇస్తానన్న ఒక్క చంద్రబాబుతోనే ఏపీలో రైతు రాజ్యం, రైతు సంక్షేమం సాధ్యమని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి స్పష్టంచేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కరప మండలం వేములవాడ శివారు సిరిగలపల్లి లంక గ్రామంలో మంగళవారం రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ, "వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మీ" 6వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మొదటి విడతలో మేనిఫెస్టో కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేస్తూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్ల పాలనలో రైతులు నిలువునా మునిగిపోయారని ఆరోపించారు. మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు రైతే రాజు అని చెప్పి అన్నదాత పథకం కింద రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేయాలని పెట్టడం రైతులందరికీ వరం లాంటిదన్నారు. ఈ సొమ్ముతో పెట్టుబడులకు అప్పులు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. చంద్రన్న మాట రైతులకు వరాల మూట అని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోలో మంచి పథకాలను పొందుపరిచారని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు కేవలం రూ.7,500 ఇచ్చి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంటోందన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి నేడు ఆక్వా, నాన్ ఆక్వా జోన్ గా విడదీసి, యూనిట్ విద్యుత్ చార్జీ రూ. 5.85 వరకు వసూలు చేస్తూ ఆక్వారంగాన్ని దెబ్బతీశారన్నారు. పోలవరం ప్రాజెక్టు పక్కన పెట్టేశారని, ఇలా ప్రజలను, రైతులను మోసం చేస్తూ కూడా తమది రైతు ప్రభుత్వమని ఎలా మాట్లాడతున్నారని ధ్వజమెత్తారు. అన్నదాతలను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం కావడంతో వారంతా నష్టాల ఊబిలో కూరుకుపోయారన్నారు. సీఎం జగన్ రైతులకిచ్చిన హామీలు నెరవేర్చకపోగా.. అనేక సంక్షేమ పథకాలను ఆపేశారని అన్నారు. రైతు ప్రయోజనాలను దెబ్బతీస్తున్న జగన్‌రెడ్డికి అన్నదాతలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనలో వ్యవసాయరంగం తిరోగమనంలో పయనిస్తుందని మండిపడ్డారు. టీడీపీతోనే వ్యవసాయ రంగం పురోగతి సాధ్యమన్నారు. ప్రతి ఎకరానికీ సాగునీరు, ప్రతి ఇంటికీ మంచినీరు... అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు, తాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి పూర్తిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు బాగుపడాలంటే టీడీపీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. అంతకుముందు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశాన్ని, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం వంగవీటి మోహనరంగ

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ(చైతన్యరథం) :** నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం వంగవీటిమోహనరంగా అని మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం అనాసాగరం గ్రామం నందు మంగళవారం నాడు వంగవీటి మోహన రంగా గారి 76వ జయంతిని పురస్కరించుకుని గ్రామస్తులు,తెదేపా కాపు నేతలు మరియు తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ.. నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం వంగవీటిమోహనరంగా అని, నాయకుడు అంటే కండ బలం కాదు గుండె బలం ఉంటే చాలు అని నిరూపించిన వ్యక్తి ఆమె అన్నారు.

వంగవీటి మోహన రంగా దేహానికి అంతం ఉందేమో కానీ, ఆయన ఆశయానికి అంతం లేదని ఆమె మాట్లాడారు. చాలామంది యువత గుండెల్లో ధైర్యం అనే పోరాట స్ఫూర్తి నింపి దివికెగసిన అమర వీరుడు వంగవీటి మోహన రంగాఅని, ఆయన జయంతి సందర్భంగా ఆయన స్మృతికి ఇవే మా ఘన నివాళులు అని పేర్కొన్నారు.

# మహిళా రక్షణ టీడీపీతోనే సాధ్యం

▼ గుంటూరులో పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళల సమావేశం



**గుంటూరు (చైతన్యరథం):** మహిళా రక్షణ టీడీపీతోనే సాధ్యమని, సమాజంలో మహిళకు రక్షణ, గుర్తింపునిచ్చిందే టీడీపీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గ పరిశీలకలు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగు మహిళలతో రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారంటీ"లో మహిళలకు మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు జరిగే మేలు గురించి మహిళలకు వివరించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందని, రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్న వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, అలానే తల్లికి వందనం ద్వారా ఒక్కొక్క పిల్లవాడికి ఏడాదికి 15,000 రూపాయలు అందిస్తామని, దీపం పథకంతో కుటుంబానికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందన్నారు. రూరల్ ప్రాంతాల్లోని మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. టీడీపీ ప్రకటించిన పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయని, వాటిని విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే ఎన్నికలలో టీడీపీ గెలుపుకి కృషి చేయాలని నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి పేర్కొన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం, గుర్తింపు ఒక్క టీడీపీతోనే సాధ్యమని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, ఘంటా మౌళిక, లామ్ నవమి,శోభారాణి, శివజ్యోతి,ప్రమీల, మీనాక్షి, దొంత సుశీల, లంక మాధవి, కరీమున్నీసా, విజయలక్ష్మి, బుజ్జి, రమాదేవి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత ప్రజానేత వంగవీటి జయంతి



**గుంటూరు (చైతన్యరథం) :** పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు గుంటూరు నగరంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గుంటూరులోని నెహ్రూనగర్, శనక్కాయల ఫ్యాకటరీ వద్ద గల రంగా విగ్రహానికి తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతకై నిరంతరం శ్రమించి అహర్నిశలు కృషిచేసిన వంగవీటి రంగా జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగోపు నాగేశ్వరరావు, తడివాక సుబ్బారావు,మిరియాల గోపి, పరుచూరి రాము, కొండెపు శేఖర్, ఎద్దల రమేష్, విజయ లక్ష్మి, మల్లి, బోసు, సాయి, అరవపల్లి శ్రీను, ఉప్పుటూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సమక్షంలో ఇంటూరి జన్మదిన వేడుకలు



**కందుకూరు (చైతన్యరథం) :** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినాన్ని శ్రేణులు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో నిర్వహించారు. లోకేష్ స్వయం గా నాగేశ్వరరావు చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేశ్వరరావు భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజానేతగా ఎదగాలని లోకేష్ ఆకాంక్షించారు.

# విజయడెయిరీ స్క్రాప్ విక్రయాల్లో అవినీతి, అక్రమాలు

- ▼ ప్రజల సంపదను కాంట్రాక్టర్లతో కలిసిన బొక్కేసిన వైసీపీ నేతలు
- ▼ వైసీపీ బాగోతం బయట పడాలంటే సీబీసీఐడీ విచారణ సరైందని డిమాండ్
- ▼ స్క్రాప్‌ని కేవలం కోటి 40 లక్షల రూపాయలకు అప్పజెప్పడంపై పలు అనుమానాలు
- ▼ వ్యవహారం మీడియాలో రావడంతో బట్టబయలు
- ▼ సీబీసీఐడీ డీజీకి లేఖ రాసిన టీడీపీ నేతలు



**చిత్తూరు(చైతన్యరథం):** చిత్తూరు జిల్లాకే కాకుండా రాష్ట్రానికి తలమానికమైన, విజయడెయిరీకి చెందిన 33 ఎకరాల భూమి ఇతరఆస్తుల్ని అమూల్ సంస్థకి అత్యంత కారు చౌకగా, కేవలం ఒక సంవత్సరానికి కోటి రూపాయలకే లీజుకి అప్పజెప్పడం ఒక ఎత్తైతే, దాదాపు 7 కోట్లు విలువైన డెయిరీ స్క్రాప్‌ని (తుక్కు) కేవలం రూ.కోటి 40 లక్షలకే విక్రయించడం మరో ఎత్తని టీడీపీ అధికారప్రతినిధి సప్తగిరిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ.. విజయడెయిరీ స్క్రాప్ అమ్మకాల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. స్క్రాప్ విక్రయానికి సంబంధించిన టెండర్లలో కాంట్రాక్టర్లు సిండికేట్ గా ఏర్పడి ప్రజాసంపదకి గండి కొట్టారన్నారు. వారిదోపిడీకి స్థానిక అధికారులు సంపూర్ణ సహకారం అందించి, కాంట్రాక్టర్ల తో చేతులుకలిపి వాటాలు పంచుకు న్నారని ప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక వైసీపీనేతలు తమకు కావలసిన వారికి స్క్రాప్ ని కేవలం కోటి 40 లక్షల రూపాయలకి అప్పజెప్ప డంపై పలు అనుమానాలున్నాయని, ఈ తతంగాన్ని దగ్గరుండి నడిపించి తమజేబులు నింపుకున్న వారి బాగోతం కూడా బయటకు రావాలన్నారు. స్క్రాప్ అమ్మకాలతో వచ్చినసొమ్మని పంచుకునే విషయంలో తేడాలు వచ్చినందునే అసలు విషయం బయట పడిందన్నారు. స్క్రాప్ అమ్మకాలకు సంబంధించిన వ్యవహారం మీడియాలో రావడంతో పెద్దఎత్తున అవినీతి జరిగినట్టు తేలిందన్నారు. ఈ విధంగా ప్రజల సంపదని ఒకరు, ఇద్దరు కాంట్రాక్టర్లకి అప్ప జెప్పి, వారిని అడ్డంపెట్టుకొని అధికార పార్టీనేతలు, అధికారులు కలిసి మెక్కేయడంపై తక్షణమే సీబీసీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, సీబీసీఐడీ డీజీకి లేఖరాశారు. స్క్రాప్ టెండర్లు మొత్తంరద్దుచేసి, మరలా కొత్తగా టెండర్లు పిలిచి, విజయడెయిరీ సంపదను కాపాడాలని సప్తగిరి ప్రసాద్, టీడీపీనేతలు లేఖలో కోరారు. మీడియా సమావేశంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేసాక్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

### జగన్ అనాలోచిత నిర్ణయాలతో..

# నష్టపోయిన అన్ని వర్గాల ప్రజలు

- డ్రగ్స్, గంజాయి విక్రయాలతో పిల్లల భవిష్యత్ నాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం
- వైసీపీ సంక్షేమ పథకాలతో భారమే తప్ప ప్రయోజనం లేదు
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపాటు



**తెనాలి (చైతన్యరథం) :** వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలంతా నరకం అనుభవిస్తున్నారని, సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. జోన్-3 పరిధిలోని తెనాలి నియోజకవర్గంలో జరిగిన టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. స్థానిక నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో పలు వర్గాల ప్రముఖులు, ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ప్రత్తిపాటి ప్రసంగించారు. నాలుగేళ్లుగా బటన్‌లు నొక్కి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పదేపదే చెబుతూ ఒక చేత్తో పది రూపాయిలు ఇచ్చి మరో చేత్తో జగన్ వంద రూపాయిలు దోచేస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. వైసీపీ సంక్షేమ పథకాలతో ప్రజలపై భారమే తప్ప ఎవరికీ ప్రయోజనకరంగా లేవని పేర్కొన్నారు. యువనేత లోకేశ్ పాదయాత్రలో మహిళలు, రైతులు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు బ్రహ్మాస్త్రం లాంటి అస్త్రాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అందించారని... వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రమించాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. నాలుగేళ్లలో ప్రజాధనాన్ని సీఎం జగన్ దుర్వియోగం చేశారని... పూర్తయిన ప్రాజెక్టులను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకుండా పాడుబెట్టి పెద్దఎత్తున నష్టం చేశారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లనూ పేదలకు అందించకుండా కాలయాపన చేస్తూ పేదలపై భారం మోపారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసిన జగన్ అసమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకొచ్చేందుకే సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పేదవాడు సంతోషంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే జగన్‌రెడ్డి టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించట్లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేస్తూ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం మద్యం సరఫరా చేస్తూ ప్రజల జీవితాలతో అడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలను చెడు అలవాట్లకు బానిసలను చేసి డబ్బులు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. మట్టి, ఇసుక, సిమెంట్ ధరలను భారీగా పెంచేశారని... పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా చేశారన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే సత్వర పరిష్కారం కోసమంటూ జగనన్న సురక్ష అంటున్నారని... గతంలో ప్రారంభించిన స్పందన, జగనన్నకు చెబుదాంకు ఏమైనా వ్యత్యాసముందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాలుగేళ్లలో స్పందనకు కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

---

### మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడమే

## స్త్రీ శక్తి ముఖ్య ఉద్దేశం

- ప్రతికుటుంబం ఆర్థికంగా స్థిరత్వం సాధించటమే లక్ష్యం
- అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం : టీడీపీ నేత వెనిగండ్ల రాము



**గుడివాడ (చైతన్యరథం) :** గుడ్‌మెన్ పేట వాటర్ ట్యాంక్ సమీపంలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో "మన గుడివాడ మన వెనిగండ్ల" అనే నినాదంతో స్త్రీ శక్తి పేరుతో మహిళలకు కుట్టు శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారిని అన్ని రకంగా ప్రోత్సహించడం జరుగుతుందని వెనిగండ్ల రాము వెల్లడించారు. మొట్ట మొదటిసారిగా స్త్రీ శక్తి కార్యక్రమాన్ని గుడ్ మెన్ పేటలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో ఇటువంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకొచ్చి మహిళలను అర్థికంగా బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెనిగండ్ల రాము అన్నారు. శిక్షణ కాలం పూర్తయిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని వెనిగండ్ల రాము భరోసా ఇచ్చారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోకుండా మీరు ఉంటున్న చోటే ఉపాధి కల్పించాలన్నదే నా ముఖ్య ఉద్దేశమని వెనిగండ్ల రాము అన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి మహికలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ విజయబాబు, తెలుగు మహిళ నాయకురాలు తులసి రాణి, తెలుగు దేశం పార్టీ నాయకులు నిమ్మగడ్డ సత్య సాయి, మాజీ కౌన్సిలర్ బొంబాయి శీను, జోన్స్ దయానంద, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, శంకరంపాడు సర్పంచ్ సుబ్బారావు, రామాపురం మాజీ సర్పంచ్ ఏసుపాదం, స్థానిక నాయకులు సురేంద్ర, పాపారావు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై

## స్థల పరిశీలన చేసిన మాలేపాటి



**కావలి (చైతన్యరథం) :** ఈనెల 7వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపట్టిన యువగళం మహా పాదయాత్ర కావలి నియోజకవర్గంలోకి వస్తున్న సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తగిన ఏర్పాట్లపై స్థల పరిశీలన చేశారు. కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట రోడ్డు అముదాలదిన్నె సెంటర్ వద్ద పాదయాత్ర బస చేయుటకు కావలి రూరల్ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థల పరిశీలన చేశారు.



ఇటీవల ప్రమాదానికి గురై నెల్లూరులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బీద రవిచంద్ర యాదవ్‌ను మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

చైతన్యరథం

# సీఎం పర్యటనను ఎందుకు అడ్డుకోకూడదూ?

- రైతుల డబ్బు ఎగ్గొట్టిన సీఎం... ఏ మోహం పెట్టుకుని జిల్లాకు వస్తారు?
- ఈ నెల 7న అనంతపురం కలెక్టరేట్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తాం
- టీడీపీ మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు వెల్లడి



**అనంతపురం (చైతన్యరథం) :** రైతులకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వని ముఖ్యమంత్రి అనంతపురం వచ్చేందుకు అర్హుడు కాదని, సీఎం పర్యటనను ఎందుకు అడ్డుకోకూడదో చెప్పాలని మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక కార్యకలపాలను నిరసిస్తూ ఈ నెల 7న అనంతపురం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాలువ పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం బీమా, పరిహారం కింద రూ.1029 కోట్లు మాత్రమే నాలుగేళ్లలో రైతులకు ఇచ్చిందని, టీడీపీ ప్రభుత్వం 2017వ సంవత్సరంలో రూ. 1126 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో ఐదేళ్లలో రూ. 3759 కోట్లు ఖర్చు చేశామన్న ఆయన... వైసీపీ హయాంలో 5.56 లక్షల మంది రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ రావాల్సి ఉందన్నారు. 2018 ఏడాదికి రావాల్సిన రూ.931 కోట్లు పరిహారం ఇస్తామని జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. దాదాపు 3 వేల కోట్లు రైతులకు ఇన్ పుట్ సబ్సిడీగా రావాల్సిన సాయాన్ని ఎగ్గొట్టారని, ఏ మొహం పెట్టుకొని ముఖ్యమంత్రి అనంతపురం వస్తున్నారని కాలువ ప్రశ్నించారు. గత ఏడాది మెట్ట సేద్యం పూర్తిగా దెబ్బతిందని, అన్ని రకాలుగా నష్టపోయిన వేరుశనగ రైతుకు పరిహారం ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నించారు. వేరుశనగకు సాయం చేయాలని స్పృహన లేని సీఎం అనంతపురం ఎలా వస్తారు? అని కాలువ నిలదీశారు.

ఈ ఏడాది బీమా ఉమ్మడి జిల్లాకు రూ.369 కోట్లు పంపిణీ చేసేందుకు జగన్ అనంతపురం వస్తున్నారని, 2018 బకాయి రూ. 931 కోట్ల తో పాటు ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా జిల్లాకు వచ్చి ప్రయోజనం ఏంటో చెప్పాల న్నారు. ఈ నెల 7న కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడుతున్నాయని, రైతులు పెద్దఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అల్లూరి ఆశయాలు కొనసాగించాలి

- అనకాపల్లిలో బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**అనకాపల్లి (చైతన్యరథం) :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్యం వీరుడు సీతారామరాజు ఆశయాలు కొనసాగించాలని బ్రిటిష్ పాలకులు మన్యంలో గిరిజనలపై అరాచకాలు హత్యాచారాలు దౌర్జన్యాలు చూసి సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. గిరిజన హక్కుల కోసం బడుగు బలహీన వర్గాలు నిరంతరం పనిచేస్తూ వారికి తోడుగా ఉంటూ నిరంతరం హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. యువత వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలని నాగ జగదీష్ కోరారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం సిద్ధిస్తుందని నమ్మి దేశం కోసం తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అని నాగజగదీష్ పేర్కొన్నారు. విశాఖ జిల్లాలో కేడీపేటలో ఉన్న అయన సమాధి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వానన్ని బుద్ధ నాగజగదీష్ కోరారు.

**స్వామి వివేకానంద ప్రసంగాలు స్ఫూర్తిదాయకం**

స్వామి వివేకానంద తన ప్రసంగాలతో యువతరాన్ని మేలుకోల్పారని, దేశ భవిష్యత్తు యువతరం చేతిలో ఉందని ఒక దేశం బాగుపడాలంటే యువతరం మేలుకొని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని టీడీపీ నేత బుద్ధ నాగ జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం అనకాపల్లి గొల్లవీధిలో వివాకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, ధనాల విష్ణుచౌదరి, సూరే సతీష్, కుప్పిలి జగన్, మల్ల గణేష్, పిట్ల రాజు, కర్రి మల్లేశ్వరరావు, బుద్ధ భువనేశ్వరరావు, బుద్ధ విశ్వనాథం, సాలాపు నాయుడు, పొలిమేర నాయుడు, సూరిశెట్టి నూక శివ అప్పారావు, కాండ్రేగుల చిన్న, పెంటకోట చంద్ర, షేక్ రియాజ్, కొణతాల బాల పీలా శ్యామ్, సారిపిల్లి శ్రీనివాసరావు, వానపల్లి కోటేశ్వరరావు, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, విల్లూరి సత్తిబాబు, అఖిల్, రమేష్ బెల్లం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి, ప్రజానాయకుడు వంగవీటి

- విజయవాడలో ఘనంగా జయంతి వేడుకలు



**విజయవాడ(చైతన్యరథం):** టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పిలుపు మేరకు విజయవాడ సింగ్ నగర్ టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో, స్వాతంత్ర పోరాట యోధుడు మన్యం వీరుడు యువతకి ఆదర్శప్రాయుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి మరియు అమరజీవి ప్రజా నాయకులు మాజీ శాసనసభ్యులు 'వంగవీటి మోహన రంగారావు' 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అనాడు స్వతంత్ర పోరాటానికి భారత దేశ ప్రజలందరూ ఏ రకంగా నడుం బిగించారో..ఈనాడు ఈ వైసీపీ జగన్ మోహన్ రెడ్డి పాలనని పాల ద్రోలడానికి ఏపిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ప్రజానీకం కూడా మరొక స్వతంత్ర పోరాటానికి సంసిద్ధం కావాలని టీడీపీ నాయకులు అన్నారు. ఇక్కడ స్వతంత్ర పోరాటం అంటే ఆర్థిక సౌలభ్యం కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం, యువతకి నిరుద్యోగ సమస్యను పాల ద్రోణడానికి, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించేటువంటి విధంగా, ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ మన హక్కుగా సాధించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ వైసీపీ ప్రభుత్వం పాల ద్రోలి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా కూర్చోపెట్టేటు వంటి బాధ్యతను రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, గంటా కృష్ణమోహన్,దెందుకూరి మురళీ కృష్ణంరాజు,దాసరి ఉదయశ్రీ, ,ఆలా తారకరామారావు, జాన్ వలి, బత్తుల కొండ,లబ్బా వైకుంఠం,పైడి శ్రీను,దాసరి దుర్గారావు, అమ్మ రావు,పిరియ సోమేస్వరరావు,మరక శ్రీను,మోతుకూరి కసిమ్, పలగాని శివ,చౌదరి సూర్యనారాయణ, గౌసియ, గౌసియ, తేళ్ల భవాని, నాగరత్నం, హరమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## సహకార రంగ డైయిరీల ఆస్తులను..

# అమూల్‌కు దోచిపెడుతున్న జగన్‌రెడ్డి

- కేసుల మాఫీ, కమీషన్ల కోసమే డైయిరీ ఆస్తులు ధారాదత్తం
- ప్రభుత్వంపై మండిపడ్డ తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహా యాదవ్



**తిరుపతి (చైతన్యరథం)** : హెరిటేజ్, సంగం డైయిరీలపై కక్షతో ముఖ్యమంత్రి జగన్ అమూల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన సీఎం జగన్... చిత్తూరు డైయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు రెడ్ కార్పెట్ వేసి రూ.650 కోట్ల డైయిరీ ఆస్తులు, 33 ఎకరాల భూమిని అమూల్‌కు ధారాదత్తం చేయడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి చెందిన సహకార డైయిరీలను కాదని గుజరాత్‌కు చెందిన అమూల్‌కు జగన్‌రెడ్డి ఇక్కడి ప్రజా సంపదను దోచిపెట్టడం దారుణమన్నారు. చిత్తూరు డైయిరీని తన కేసుల మాఫీ కోసం.. ఎక్కడో గుజరాత్‌కు చెందిన అమూలకు ఏడాదికి కోటి రూపాయాల లీజుపై 99 ఏళ్లకు అప్పగించడం దుర్మార్గమన్నారు. తమిళ నాడు, కర్ణాటక ప్రభుత్వాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెడితే... జగన్ మాత్రం తన కేసుల మాఫీ, కమీషన్ల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డరు. అమూల్ వల్ల రాష్ట్రంలోని ఏ ఒక్క పాడిరైతుకు మేలు జరగలేదని, మేలు జరిగిందల్లా ఒక్క జగన్‌రెడ్డికి మాత్రమేన న్నారు. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు సంబంధించిన నందిని అనే పాల ఉత్పత్తి సంస్థ ఏపీలోని అంగన్వాడీ కేంద్రాలకు రవాణా ఖర్చులతో కలిపి లీటరు రూ.57.25 చొప్పున పాలను సరఫరా చేస్తుండగా.. అమూల్‌కు మాత్రం రవాణా ఖర్చులను తామే చెల్లిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొనడం వైసీపీ అమూల్ సంస్థకు మధ్య ఉన్న లాలూచీ ఒప్పందానికి అద్దం పడుతుందన్నారు. ఈ పాల సరఫరా ఒప్పందం ప్రకారం అమూల్‌పై పన్ను భారం పడకుండా తామే చెల్లిస్తామంటూ ప్రభుత్వం పేర్కొంది. పాలపై విధించే 5% జీఎస్టీ కూడా ప్రభుత్వమే భరించనుంది. ఇలా రవాణా ఖర్చులు, పన్నుల రూపేణా ప్రభుత్వానికి ఏడాదికి రూ.12 కోట్ల భారం పడనుంది. ఇలా అమూల్‌కు జగన్ రెడ్డి రూపాయికి రూపాయి దోచి పెడుతున్నారు. స్థానిక డైరీలను నిర్వీర్యం చేస్తున్నారు. పాడి రైతుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని నరసింహ ప్రసాద్ ధ్వజమెత్తారు.

## ఏపి రాష్ట్ర గవర్నర్‌తో మాజీ మంత్రి పల్లె మర్యాదపూర్వక భేటీ





**పుట్టపర్తి (చైతన్యరథం)**: రెండు రోజులు పర్యటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని టీడీపీ నేత, మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం నాడు ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తికి విచ్చేసి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి మహసమధిని దర్శించుకోవడంతో పాటుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతులు మీదుగా శ్రీసాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభోత్సవం చేయడం సంతోషాన్నిచ్చింది అని మాజీ మంత్రి పల్లె అన్నారు.

## ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం



- భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్రను విజయవంతం చేయండి
- మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపు

**మంత్రాలయం(చైతన్యరథం)**: ప్రజలు కోసం పనిచేసే ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని 2024 లో కచ్చితంగా అధికారం లోకి వస్తుంది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు పెద్దకడూబురులో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్ర మంత్రాలయం నియోజకవర్గం లో 7 వ తేదీన ఉన్నందున మండల కన్వీనర్ బసల దోడ్డి ఈరన్న అధ్యక్షతన తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఫాంహౌస్ లో జరిగిన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, వైయస్ జగన్ మోహన్ రెడ్డి పని అయిపోయిందని వచ్చేంది తెలుగు దేశం పార్టీ అని నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. అలాగే ఈ నెల 7 వ తేదీన పెద్ద కడూబురు మండలంలో తారపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్ర ప్రారంభం అవుతుంది కాబట్టి మహ నాడులో టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్ట్ అయిన 6 పథకాలు ప్రజలలోకి తీసుకు వెళ్లాలని అందుకోసమే ఈ ప్రచార బస్సు యాత్రను తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసిందని మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, అన్ని గ్రామాలు నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు,కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, జిల్లా కార్యదర్శి చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు,మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపు సుల్తాన్,బిసి నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాత్ రెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డి,దశరథి రాముడు, తెలుగు యువత నాడిగేని మహదేవ్, బిసి సాధికారిక సభ్యులు కురువ మల్లికార్జున, జంపాపురం క్రిష్ణ రెడ్డి, చిన్న భూంపల్లి నరసింహులు,మంత్రాలయం పవన్ కూమర్, మీ సేవ అంజనేయులు, వగరూరు పవన్ కూమర్ రెడ్డి,నాడిగేని వీరారెడ్డి, అబ్దుల్ సాబ్, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి లు మారెప్ప, ఏసేపు, బోగ్గుల నరసన్న,రాజాబాబు, ఎంపిటిసి సభ్యులు రాజు,టి యన్ యస్ ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు శంకర్ నాయక్, ఐ టిడిపి బృందం భూంపల్లి నిలకఠ,బసలదోడ్డి క్రిష్ణ, లక్ష్మారి చిదానంద, దుద్దినాగేష్, వగరూరు లింగప్ప,మబ్బు లక్ష్మన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు తగవు

### ప్రధాని మోదీ ఉద్ఘాటన



న్యూఢిల్లీ: ఉగ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని, సరిహద్దులు దాటి మరీ ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలను అడ్డుకోవటంలో ఎలాంటి సంకోచాలు ఉండకూడదని పాకిస్థాన్‌ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ గట్టి హెచ్చరిక జారీ చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యాకు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు పాల్గొన్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) వర్చువల్ సమావేశంలో మంగళవారం ప్రధాని మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదం, టెర్రరిజానికి ఆర్థిక తోడ్పాటును ఎదుర్కోవడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించిందన్నారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవటానికి పరస్పర సహకారాన్ని విస్తరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరులో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని ప్రధాని మోదీ ఉద్ఘాటీస్తూ ఏ రూపంలోనైనా, ఎలాంటి అభివ్యక్తిలోనైనా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనం కలిసి పోరాడాలన్నారు. భారత అధ్యక్షతన జరిగిన ఈ వర్చువల్ సమావేశానికి కజకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, ఇరాన్ నాయకులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని మోదీ తన ప్రసంగంలో ప్రపంచ ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను కూడా ప్రస్తావించారు. వివాదాలు, ఉద్రిక్తతలు, అంటువ్యాధులు చుట్టుముట్టిన ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభం పెద్ద సవాలు అన్నారు. దీనిని ఎదుర్కోవడానికి ఐక్యంగా కృషి చేయాలని అయన అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితిపై మాట్లాడుతూ, ఆ దేశానికి సంబంధించి భారతదేశం ఆందోళనలు, అంచనాలు ఇతర ఎస్‌సీఓ దేశాల మాదిరిగానే ఉన్నాయన్నారు. యురేషియా శాంతి, శ్రేయస్సు, అభివృద్ధికి ఎస్‌సీఓ ఒక కీలక వేదికగా ఉద్భవించిందన్నారు. ఈ ప్రాంతం (యురేషియా)తో భారతదేశానికి వేల సంవత్సరాల నాటి సాంస్కృతిక సంబంధాలు మన భాగస్వామ్య వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్నాయన్నారు. ఎస్‌సీఓ అధ్యక్షుడిగా, భారతదేశం మా బహుముఖ సహకారాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి నిరంతర ప్రయత్నాలు చేసింది. స్టార్టప్, ఇన్నోవేషన్, సాంప్రదాయ వైద్యం, యువత సాధికారత, డిజిటల్ చేరిక, భాగస్వామ్య బౌద్ధ వారసత్వం వంటి ఐదు సహకార స్తంభాలను భారతదేశం ఎస్‌సీఓ నెలకొల్పిందన్నారు. ఎస్‌సీఓలో సంస్కరణలు, ఆధునికీకరణ ప్రతిపాదనకు భారతదేశం మద్దతు ఇస్తుందన్నారు. ఇరాన్ కొత్త సభ్యుడిగా ఎస్‌సీఓకుటుంబంలో చేరబోతున్నందుకు తాను సంతోషిస్తున్నానన్నారు. బెలారస్‌కు ఎస్‌సీఓ సభ్యత్వం కోసం సంబంధిత పత్రాలపై సంతకం చేయడాన్నికూడా ప్రధాన మంత్రి స్వాగతించారు. ప్రజలు-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశ్యంతో భారత అధ్యక్షతన అనేక సంతకాల కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎస్‌సీఓతో భారతదేశ అనుబంధం 2005లో పరిశీలక దేశంగా ప్రారంభమైంది. 2017లో జరిగిన అస్తానా శిఖరాగ్ర సమావేశంలో భారత్ ఎస్‌సీఓలో పూర్తి సభ్య దేశంగా మారింది. రష్యా,చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షులచే 2001లో షాంఘైలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఎస్‌సీఓ ఏర్పాటైంది. భారత్, పాకిస్తాన్‌లు 2017లో షాంఘై సహకార సంస్థలో పూర్తి సభ్యదేశాలుగా మారాయి.

# అన్నీ పరిశీలించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటా

### మహారాష్ట్ర స్పీకర్ నార్వేకర్



ముంబయి: ఎన్సీపీలో ఇటీవలి తిరుగుబాటు తరువాత తనకు అందిన ఫిర్యాదులపై అన్ని విషయాలూ నిశితంగా పరిశీలించిన తరువాత న్యాయమైన నిర్ణయం తీసుకుంటానని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ చెప్పారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ) అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు చేసిన ఆయన అన్న కుమారుడు అజిత్ పవార్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో కలిసి, ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో చేరినవిషయం తెలిసిందే. ఈ క్రమంలో అజాత్‌పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, మిగిలిన ఎమ్మెల్యేలను మంత్రి పదవులు వరించాయి.

శరద్ పవార్, అజిత్‌పవార్ ఇద్దరూపార్టీ మొత్తం తమ వెంటే ఉందని చెప్పుకుంటున్నారు. అనేక వినతులు, ఫిర్యాదులు తన కార్యాలయానికి చేరుకున్నాయని నార్వేకర్ అన్నారు. రాజకీయపార్టీకి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో,వారు ఏమి అడుగుతున్నారో చూడాలని ఆయన అన్నారు. ఇద్దరూ తమ స్వంత విప్‌లను నియమించుకున్నందున, రెండు శిబిరాల నుండి అనర్హత అభ్యర్థనలపై ఆ విప్‌లు ఎలా ముందుకు వెళ్తారు అనే దానిపైనా, వారి అభ్యర్థనలు పార్టీ రాజ్యాంగానికి సరిపోతాయో లేదో పరిశీలించాల్సి ఉంటుందని స్పీకర్ చెప్పారు. విప్‌పై సుప్రీం కోర్టు గతంలోనే నిర్దిష్ట తీర్పు ఇచ్చింది. రాజకీయ పార్టీ నిర్ణయం ఆధారంగా విప్‌ను నియమిస్తారు. నేడు, ఒకటి కంటే ఎక్కువ వర్గాలు నాయకత్వం వహిస్తున్నప్పుడు, నేను మొదట రాజకీయ పార్టీకి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో, వారు ఏమి కోరుకుంటున్నారో చూడాలి. అది ఆ పార్టీ రాజ్యాంగానికి సరిపోతుందా అనే విషయం కూడా పరిశీలించాలి.. విషయంపై నిర్ణయం తీసుకోవడానికి నేను అన్ని విషయాలు కూలంకుషంగా పరిశీలించాల్సి ఉంటుందని నార్వేకర్ స్పష్టంచేశారు. స్పీకర్ నిర్ణయం తరువాత ఎవరైనా తర్వాత కోర్టుకు వెళ్లవచ్చు, అది వారి హక్కు అన్నారు. అయితే తన నిర్ణయం మాత్రం నిర్దేశించిన నియమాలు, నిభంధనలపై ఆధారపడి ఉంటుందని హామీఇచ్చారు. అన్యాయమైన జాప్యం జరగదు, న్యాయవిరుద్ధానికి దారితీసే దేనిలోనూ నేను తొందరపడను అని చెప్పారు. ఇలా ఉంటే శివసేనకు చెందిన ఉద్ధవ్ థాకరే శిబిరం కూడా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గతఏడాది శివసేనను చీల్చి,బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన షిండే, ఇతర శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను సత్వంర తేల్చాలంటూ శివసేన(యుబిటి) మంగళవారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈఅనర్హత పిటిషన్లు ఏడాది కాలంగా స్పీకర్ ముందుపెండింగ్‌లో ఉన్నాయి. అనర్హత పిటిషన్లపై సహేతుక వ్యవధిలో నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్‌ను ఈ ఏడాది మే నెలలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.సుప్రీంకోర్టు ఆదేశాలతర్వాత కూడా అనర్హత వేటు ప్రక్రియలో ఎలాంటి పురోగతిలేదని థాకరేవర్గం ఎమ్మెల్యే సునీల్ ప్రభు అన్నారు.



# బీజేపీ ఒక సీరియల్ కిల్లర్


### శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ వ్యాఖ్యలు


ముంబై: భారతీయ జనతా పార్టీపై శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఒకో "సీరియల్ కిల్లర్", "సీరియల్ రేపిస్ట్" అని అభివర్ణించారు. నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ (ఎన్‌సీపీ) అధినేత అజిత్ పవార్ పార్టీని నిలువునా చీల్చి మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని పభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా చేరిన నేపథ్యంలో సంజయ్‌రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీపీ నాయకుడు అజిత్ పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు శరద్ పవార్‌పై తిరుగుబాటు చేసి మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరిన కొద్ది రోజుల తరువాత,సంజయ్ రౌత్ మంగళవారం భారతీయ జనతాపార్టీపై విరుచుకుపడ్డారు. రాజకీయాలలో సీరియల్ కిల్లర్, సీరియల్ రేపిస్ట్ పాత్రలను బీజేపీ పోషిస్తోందన్నారు. మహా రాష్ట్ర పరిణామాల వెనుక కచ్చితంగా కేంద్రం ఉంది. వరుస హత్యలు, వరుస అత్యాచారాలకు పాల్పడే నేరస్థుల్లాగా బీజేపీ పద్ధతి ఈసారి కూడా గతంలో మాదిరిగానే ఉంది. వారు తమ స్వంత లక్ష్యాల కోసం ముందుగా రాజకీయ పార్టీలను చీల్చుతారు. తరువాత చీలికవర్గాలను నిస్సిగ్గుగా కలిపేసుకుంటున్నారని సంజయ్ రౌత్ విమర్శించారు.

# హొటల్లోకి దూసుకెళ్లిన ట్రక్కు

### 15 మంది మృతి - 20 మందికి గాయాలు

మహారాష్ట్రలోని ధులే జిల్లాలో హైవే పక్కన ఉన్న హొటల్లోకి ట్రక్కు దూసుకెళ్లిన ప్రమాదంలో కనీసం 15 మంది మృతి చెందారు. మరో 20మంది గాయపడ్డారు. రాష్ట్ర రాజధానికి దాదాపు 300కిలో మీటర్ల దూరంలోని ధులే జిల్లాలోని ముంబై-ఆగ్రా హైవేపై పలాస్నేర్ గ్రామసమీపంలో మంగళవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. హైవేపై అదుపు తప్పిన కంటైనర్ ట్రక్కు మొదట నాలుగు వాహనాలను ఢీకొట్టింది, తరువాత హైవే పక్కన ఉన్న ఒక హొటల్‌లోకి దూసుకెళ్లింది.






ట్రక్కుబ్రేక్‌లు ఫెయిల్‌కావడంతో దాని డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో రెండు మోటార్ సైకిళ్లు, కారు, మరో కంటైనర్‌ను ఢీకొట్టింది. అనంతరం హైవేపై బస్టాప్‌సమీపంలో ఉన్న హొటల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. మధ్యప్రదేశ్ నుండి ఈ ట్రక్కు ధూలే వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరి గింది. బస్‌స్టాప్‌లో బస్సు కోసం వేచి ఉన్న వారిలో కొందరు కూడా ఈ ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను శిర్పూర్, ధూలేలోని ఆసుపత్రులకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చైతన్యరథం

# ఎన్నడూ లేనంత ఐక్యంగా రష్యా: పుతిన్

మాస్కో: రష్యా ప్రజలు గతంలో కన్నా ఇప్పుడు మరింత సంఘటితంగా ఉన్నారని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. గత నెలలో జరిగిన స్వల్పకాలిక తిరుగుబాటు తర్వాత తొలిసారిగా ఒక అంతర్జాతీయ వేదికపై పుతిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యన్ ప్రజలు గతంలో కంటే ఎక్కువ ఐక్యంగా ఉన్నారని షాంఘై సహకార సంస (ఎస్‌సీఓ) వర్చువల్ సమావేశంలో మంగళవారం పుతిన్ అన్నారు. చైనా, భారత్, సహా పలు ఆసియా దేశాలు పాల్గొన్న ఈ సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ ఇటీవల వాగ్నర్ కిరాయి సైన్యం నేత ప్రిగోజిన్ తిరుగుబాటు సమయంలో రష్యన్ రాజకీయ వర్గాలు, మొత్తం సమాజం స్పష్టంగా వారి ఐక్యతను, ఉన్నత మైన బాధ్యతను ప్రదర్శించిందన్నారు. గత నెల చివరిలో వాగ్నర్ కిరాయి సైన్యం నాయకుడు యెవ్జెనీ ప్రిగోజిన్ నేతృత్వంలోని స్వల్పకాలిక తిరుగుబాటు తర్వాత దేశంలో తన పట్టు ఏ మాత్రం సడలలేదని, తన అధికారం గురించి ఏవైనా సందేహాలుంటే



తొలగించాలనే సంకల్పం ఎస్‌సీఓ వర్చువల్ సమావేశంలో పుతిన్‌చేసిన ప్రసంగంలో వ్యక్తమైంది. ఆసియాలోని కీలక మిత్రదేశాలతో జరిగిన ఈ సమావేశంలో రష్యా ఐక్యతపై పుతిన్ నొక్కిచెప్పినట్లుగా అనిపించింది.

ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొంటున్న వాగ్నెర్ యోధులు గతనెలలో హటాత్తుగా తిరుగుబాటు చేసి, దక్షిణాది నగరాన్ని తమ అధీనంలోకి తీసుకుని, మాస్కో వైపుగా సాగిన విషయం తెలిసిందే. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో మధ్యవర్తిత్వంలో జరిగిన ఒప్పందంతో తిరుగుబాటు దారులు స్వల్ప వ్యవధిలోనే వెనక్కి తగ్గారు. అంతర్యుద్ధాన్ని నివారించినందుకు తన సైన్యం, భద్రతా సేవలకు ఆ సందర్భంగా పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా పాశ్చాత్య ఆంక్షలు, రెచ్చగొట్టే చర్యలకు వ్యతిరేకంగా రష్యా నిలబడుతుందని ఎస్‌సీఓ సమావేశంలో చేసిన తన ప్రసంగంలో పుతిన్ అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌తో సంబంధాలను పెంచుకోవాలని మాస్కో యోచిస్తున్నదన్నారు. స్థానిక కరెన్సీలలోనే విదేశీ వాణిజ్యానికి రష్యా మద్దతునిస్తుందన్నారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభ ప్రమాదం పెరుగుతోందని కూడా ఆయన హెచ్చరించారు.



## కొత్త ప్రచ్ఛన్న యుద్ధంపై అప్రమత్తం జిన్‌పింగ్

బీజింగ్: కొత్త ప్రచ్ఛన్న యుద్ధం అప్రమత్తంగా ఉండాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ హెచ్చరించారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ)నాయకుల వర్చువల్ సమ్మిట్‌లో జిన్‌పింగ్ మాట్లాడుతూ ఈ హెచ్చరిక చేశారు. కొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని రేకెత్తించే, ఈ ప్రాంతంలో ఘర్షణను సృష్టించే బాహ్య శక్తులపట్ల మనం అత్యంత అప్రమత్తంగా ఉండాలి. మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుని, ఉద్రిక్తతలకు దారితీసే ఏ దేశాన్నైనా వ్యతిరేకించాల్సిందేనని జిన్‌పింగ్ అన్నారు.

## ఇరాన్‌లో అత్యాచార నేరానికి ముగ్గురికి ఉరి

టెహ్రాన్: మహిళలను నమ్మించి, మత్తు మందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడిన ముగ్గురికి ఇరాన్‌లో మంగళవారం ఉరిశిక్ష అమలు చేశారు. 2021 చివరిలో హార్మోజ్‌గాన్‌లోని దక్షిణ ప్రావిన్స్‌లో 12లైంగిక వేధింపుల కేసుల్లో ఈ ముగ్గురిపై ఆరోపణలు ఉన్నాయి. మోసపూరిత ప్రకటనలతో మహిళలను నకిలీ కాస్మెటిక్ సర్జరీ క్లినిక్‌కి రప్పించి,మత్తుమందు ఇచ్చి ఈ ముగ్గురూ అత్యాచారాలకు పాల్పడేవారు. అనధికారిక బ్యూటీ సెలూన్‌లో అనేక మంది మహిళలపై అత్యాచారం చేసిన ముగ్గురు వ్యక్తులను ఈ ఉదయం బందర్ అబ్బాస్‌జైలులో ఉరితీశారని ఇరాన్ అధికార వర్గాలు తెలిపాయి. వారిలో ఒకరు మెడికల్ అసిస్టెంట్.మిగిలిన ఇద్దరు అతడి సహాయకులు. సౌందర్య చికిత్సల కోసం ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రకటనల ద్వారా ఏడుగురు బాధితులను నకిలీక్లినిక్‌కి రప్పించారు. ఆపై వారికి మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశారు. ఐదు అత్యాచారం కేసులతో పాటు డ్రగ్స్ దొంగతనం చేసిన ఆరోపణలపై ఉరిశిక్ష విధించారని అధికార వర్గాలు తెలిపాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం.. చైనా తరువాత ఇరాన్‌లోనే ఉరిశిక్షలు ఎక్కువగా అమలవుతున్నాయి. గత సంవత్సరం ఇరాన్‌లో కనీసం 582 మందిని ఉరితీశారు.

# ఆఫ్ఘనిస్తాన్‌కు ఇండియా భారీ సాయం

**10,000 మెట్రిక్ టన్నుల గోధుమల విరాళం**



కాబూల్: విపరీతమైన ఆహార సంక్షోభంతో సత మతమవుతున్న ఆఫ్ఘనిస్తాన్‌కు భారతదేశం 10,000 మెట్రిక్ టన్నుల గోధుమలను సాయంగా పంపించింది. 10,000 మెట్రిక్ టన్నుల గోధుమలు మంగళవారం ఆఫ్ఘనిస్తాన్‌లోని హెరాత్ నగరానికి చేరుకున్నాయని యునైటెడ్ నేషన్స్ వరల్డ్ ఫర్ ఫుడ్‌ప్రోగ్రామ్ (యూఎన్‌డబ్ల్యుఎఫ్‌పీ) ఒక ట్వీట్‌లో తెలిపింది. భారత ప్రభుత్వం విరాళంగా అందించిన గోధుమలు హెరాత్‌కు చేరుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్ అంతటా ఆకలితో ఉన్న కుటుంబాలకు పంపిణీచేయడం కోసం వీటిని మిల్లింగ్ చేస్తున్నారని తెలిపింది. గత నెలలో, ఇరాన్‌లోని చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌కు భారత ప్రభుత్వం మరో 20,000మెట్రిక్ టన్నుల గోధుమలను పంపించింది. తాలిబాన్ ఆధ్వర్యంలోని ఆఫ్ఘనిస్తాన్ అత్యంత ఘోరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆహార కార్యక్రమం అంచనా ప్రకారం. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల కారణంగా 90లక్షల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. 2021 ఆగస్ట్‌లో తాలిబాన్లు అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుండి, ఉగ్రవాదం, పేలుళ్ల కేసులు పెరగడంతో దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయి. బాలికలు పాఠశాలలకు వెళ్లకుండా నిషేధించారు. మహిళలు విశ్వవిద్యాలయాలకు వెళ్లరాదు. సహాయ సంస్థలతో పని చేయడాన్ని నిషేధించారు. మొత్తం మీద దేశంలోని మహిళలకు ప్రాథమిక హక్కులు మృగ్యమయ్యాయి.

# ఈజిప్ట్, తుర్కియే దౌత్య సంబంధాల పునరుద్ధరణ

కైరో: ఈజిప్టు, తుర్కియే దేశాలు సాధారణ దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోవటంలో భాగంగా పరస్పరం రాయబారులను నియమించుకున్నాయని ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వశాఖ మంగళవారం తెలిపింది. తుర్కియే రాజధాని అంకారాలో ఈజిప్ట్ రాయబారిగా అమ్ర్ ఎల్హమామి నియమితులయ్యారు. అదే విధంగా ఈజిప్టు రాజధాని కైరోలో తుర్కియే రాయబారిగా సలీహ్ ముట్లూ సేన్‌ను ఆదేశం నియమించిందని నామినేట్ చేసిందని ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండుదేశాల మధ్య మరోసారి సాధారణ సంబంధాలను నెలకొల్పడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించే దిశగా పనిచేయడానికి పరస్పర సంకల్పాన్ని వ్యక్తపరుస్తోందన్నారు.




ఈజిప్ట్ విదేశాంగ మంత్రి సమేహ్ షౌక్రీ ఈవారం తుర్కియేలో పర్యటించనున్నారు. గతంలో రెండు దేశాల విదేశాంగ మంత్రులు కైరోలో సమావేశమైన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్‌లో రాయబారులను తిరిగి నియమించుకోవాలనే అంగీకారం కుదిరింది. ఆ సమయంలో, ఈజిప్టు విదేశాంగ మంత్రి సమేహ్ షౌక్రీ మాట్లాడుతూ, రాయబారుల పునర్నియామకం రెండు దేశాల మధ్య అధ్యక్ష శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సంవత్సరాల సుదీర్ఘ ప్రక్రియకు నాంది అని చెప్పారు. అయితే దౌత్య సంబంధాలు ఎప్పుడు పూర్తిగా పునరుద్ధరించ బడతాయనే దానిపై నిర్దిష్ట కాల పరిమితిలేదన్నారు. 2013లో ఎల్‌సిసి నేతృత్వంలోని ఈజిప్టు సైన్యం ఇప్పుడు నిషేధించబడిన ముస్లిం బ్రదర్‌హుడ్ సభ్యు డైన ఆదేశ అధ్యక్షుడు మొహమ్మద్ మోర్సీని తొలగించినప్పుడు రెండుదేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగామారాయి.ఈ ప్రాంతంలోని మిలిటెంట్ ఇస్లామిస్ట్ గ్రూపులకు తుర్కియే మద్దతు ఇస్తోందని, అరబ్‌దేశాల దేశీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందనే ఈజిప్టు ఆరోపణలతో రెండు దేశాలు తమ రాయబారులను ఉపసంహరించుకున్నాయి.

# నాడు


## రోడ్డు మార్గం లేని ప్రాంతాల కోసం ఫీడర్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసిన చంద్రబాబు



# నేడు

## వాటిని మూలన పడేసి.. ప్రజలను రోడ్డున పడేసిన జగన్ రెడ్డి



### నిండు గర్భిణికి నడకయాతన

» రోడ్డు సదుపాయం లేక రెండు కి.మీ. నడక



గర్భిణిని నడిపించుకుంటూ తీసుకువస్తున్న కుటుంబసభ్యులు

పెదబయలు (అల్లూరి సీతారామరాజు జిల్లా), జూన్ 28: సరైన రోడ్డు సదుపాయం లేక నిండు గర్భిణి నడకయాతన అనుభవించింది. అల్లూరి సీతా రామరాజు జిల్లా పెదబయలు మండలం మారు మూల కిముడుపల్లి పంచాయతీ చీపురుగొంది గ్రామానికి చెందిన కొర్రా రంగమ్మ (29)కు బుధ వారం పురిటి నొప్పులు వచ్చాయి. అయితే ఆ గ్రామా